ప్రజాశక్తి

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వికలాంగునికి ట్రై సైకిల్ అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

దేశాభివృద్ధిలో వికలాంగుల పాత్ర గొప్పది

- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఎయులో జాతీయ దివ్య కళా మేళా ప్రారంభం

వార్త మెయిన్‌లో..

అచ్యుతాపురంలో..

నేడు కార్మిక రక్షణ యాత్ర సభ

- హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- నేటితో ముగియనున్న బైకు ర్యాలీ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఫార్మా, సెజ్ ఉద్యోగులు, కార్మికుల భద్రతకు సిపిఎం చేపట్టిన రక్షణ యాత్ర బైక్ ర్యాలీ శుక్రవారంతో ముగియనుంది. సోమవారం పాయకరావుపేట గ్రంథాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి, పరవాడ మండలాల్లోని పలు గ్రామాల మీదుగా సాగింది. శుక్రవారం మధ్యాహ్నం వరకు బైక్ ర్యాలీ కొనసాగించి సాయంత్రం నాలుగు గంటలకు అచ్యుతాపురం జంక్షన్‌లో ముగింపు సభ చేపట్టనున్నారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

రక్షణ యాత్ర తలపెట్టినన్ని రోజులూ నిర్వాసిత, కార్మికుల నివాసిత, పారిశ్రామిక ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, రాత్రుల్లో గ్రామాల్లోనే యాత్రా బృందం సభ్యులు ఉన్నారు. వారి దృష్టికి కాలుష్య, ఉపాధి సమస్యలను ప్రజలు తీసుకొచ్చారు. వలస కార్మికుల చట్టం అమలు చేయకపోవడంతో తక్కువ జీతాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రమాద ప్రదేశాల్లో పలువురు పనిచేస్తున్నట్టు తేలింది.

ప్రమాదాలకు మూల కారణాలను తెలియజేసిన రక్షణ యాత్ర

చట్టబద్ధమైన నిబంధనలను పక్కనబెట్టి, యాజమానులకు అనుకూలమైన విధానాల అమలు ఫలితంగా ప్రమాదాల రూపంలో వాటి దుష్ఫలితాలు కనబడుతున్నా ప్రభుత్వాలు సమీక్షించడంలేదు. పారిశ్రామికాభివృద్ధి పేరుతో ఉద్యోగులు, కార్మికులు, ప్రజల భద్రతను విస్మరిస్తున్నాయి. ఎసెన్షియా కంపెనీలో 17 మంది, సినర్జిన్ కంపెనీలో నలుగురు మృతికి కారణమైన యాజమానులపై ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించింది తప్పితే ప్రమాద తీవ్రతకు తగిన కేసులు నమోదుచేయలేదు. భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని యాజమానులు గుర్తించేలా ప్రభుత్వ మిగతా 2లో..

విశాఖలో జోరు వాన

- తీరంలో ఈదురు గాలులు
- సేదతీరిన జనం
- ఎండ, ఉక్కబోత నుంచి ఉపశమనం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వారం రోజులుగా ఎండలు, ఉక్కబోతతో ఇబ్బంది పడుతున్న విశాఖ నగర వాసులకు గురువారం కురిసిన భారీ వర్షం ఉపశమనాన్నిచ్చింది. మధ్యాహ్నం వరకూ ఎండ తీవ్రత ఎక్కువుగా ఉన్నా.. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. సాయంత్రం 4 గంటల సమయంలో దట్టమైన నల్లని మేఘాలు నగరాన్ని కమ్మేశాయి. ఈ సందర్భంగా గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. నగరంలోని పాత డెయిరీ ఫారం, జూపార్క్, కైలాసగిరి, విశాలాక్షినగర్, మధురవాడ, రుషికొండ ప్రాంతాల వారు సముద్ర ఉపరితలం నుంచి వీచిన గాలులతో కాస్త భయాందోళనకు గురయ్యారు. నగరంలోని మిగతా 2లో..

నేడు సీతారాం ఏచూరి సంస్మరణ సభ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శుక్రవారం ఉదయం 10 గంటలకు డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరుగనుంది. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షతన జరగనున్న ఈ సభలో ముఖ్య వక్తగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొనున్నారు. టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, జనసేన రాష్ట్ర నాయకులు కోన తాతారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కె.శంకరరావు తదితరులు వక్తలుగా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

21న గురజాడ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామరాజు విజ్ఞాన కేంద్రంలో శనివారం జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరరావు తెలిపారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురజాడ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కవితలు, హెరీలా హప్ పోటీలు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. జయంతి సభ అనంతరం పోటీలో పాల్గొన్న కళాకారులకు, విద్యార్థులకు అతిథులచే బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. సీనియర్ జర్నలిస్టు నాగ బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు అడుగు జాడలో ప్రస్తుత సమాజం నడవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అటువంటి మహాకవి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న సాంస్కృతిక వేదికను అభినందిస్తూ ఈ ఉత్సవాల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గురజాడ సాంస్కృతిక వేదిక బాధ్యులు వై.అప్పారావు, ఫ్రాన్సిస్, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం షార్ట్ ఫిల్మ్ విభాగ బాధ్యులు ఎం.ఎల్లాజీ, అబ్దుల్ అహ్మద్ అష్రఫ్, పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గురజాడ సాంస్కృతిక వేదిక ప్రతినిధులు

మొదటి పేజీ తరువాయి..

నేడు కార్మిక రక్షణ యాత్ర సభ

తీరులేదు. ఈ నేపథ్యంలో అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యాలు భద్రతపై చూపుతున్న నిర్లక్ష్యాన్ని కార్మికులు, ఉద్యోగులు, ప్రజల్లోకి తీసుకెళ్లి.. ప్రమాదాల నియంత్రణకు ఒత్తిడి తేవాల్సిన ఆవశ్యకతను వివరించేందుకు ఐదు రోజుల పాటు సిపిఎం ఈ రక్షణ యాత్ర చేపట్టింది. ఆ లక్ష్యం నెరవేరింది. పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం నేతృత్వాన సాగిన బైక్ ర్యాలీలో జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు సహా జి.నాయినిబాబు, శివాజీ, సోమునాయుడు, నర్సింహమూర్తి, తౌడన్నదొర, దేముడు నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, చలపతి, వరహాలు, నూకన్న ఉన్నారు.

మధురవాడ అండర్ పాస్ వే వద్ద నిలిచిన వర్షపునీటిలోనే సాగుతున్న రాకపోకలు

విశాఖలో జోరు వాన

ఆర్‌టిసి కాంప్లెక్స్ ఏరియా, సీతమ్మధార, అక్కయ్యపాలెం, గాజువాక, మధురవాడ సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. పశ్చిమ వాయువ్య దిశగా గాలులు వీయడంతో వాతావరణంలో ఈ అకస్మిక తేడా వచ్చినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గురువారం సాయంత్రం గాలులు వీచాయని తెలిపారు. జిల్లాలోని ఆనందపురం మండలం, శొంఠ్యాం, మిందివానిపాలెం, గిడిజాల, ముచ్చర్ల, గండిగుండం, రామవరం వంటి చోట్ల భారీ వర్షమే నమోదైంది. మధురవాడ కేంద్రంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో జనం ఇబ్బంది పడ్డారు.

జెసిబిలు, పిపిఇ కిట్లు అందజేత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సఫాయిమిత్ర కార్మికుల సంక్షేమం, ఆరోగ్యమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రత్వ శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జోన్ - 3 లాసన్స్ బే కాలనీ ఎంఎస్ఎఫ్-3లో జరిగిన కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి సఫాయిమిత్ర కార్మికులకు జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సఫాయిమిత్ర కార్మికులు భూగర్భ డ్రైనేజీలో దిగి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవలసి వస్తోందని, అందుకు ఏ ఒక్క సపాయిమిత్ర కార్మికుడు మ్యాన్ హోల్‌లో దిగకుండా వారి కోసం నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులకు స్వచ్ఛత ఉజ్వల యోజన పథకం కింద ప్రత్యేకమైన రెండు జెసిబి వాహనాలను, నమస్తే అనే కార్యక్రమం కింద సఫాయిమిత్ర కార్మికులకు పనిముట్లను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - 2047పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్వర్ణాంధ్ర 2047పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ విసి హాలులో స్వర్ణాంధ్ర - 2047పై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖలో ప్రస్తుత లక్ష్యాలు, రాబోయే ఐదేళ్లలో సాధించబోయే ఫలితాలపై ముందస్తు ప్రణాళికలతో నివేదికను సిద్ధం చేయాలని అన్నారు.

ఆర్గానిక్ దుస్తులతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సేంద్రీయ పత్తి, ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగించి వస్త్రాలను వాడుకలోకి తెచ్చినట్టు నీత్ డిజైనర్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మి కొండాల తెలిపారు. చిన్న పిల్లల కోసం రూపొందించిన ఈ సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన దుస్తులు ఎంతో మేలైనవని అన్నారు. అందరికీ అవగాహన కల్పించేందుకు 'వేర్ థ ఛేంజ్' నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించామన్నారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం విశాఖలోని వి - హెల్త్ కేర్‌లో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వి - హెల్త్ కేర్ డైరెక్టర్ కెఎంకె.రమేష్ మట్లాడారు. పసిపిల్లల లేలేత చర్మ ఆరోగ్యం కోసం అర్గానిక్ దుస్తులు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో లక్ష్మి కొండాల తమ ఉత్పత్తుల గురించి వివరించారు. నవంబరు 10వ తేదీన సిరిపురం చిల్డ్రన్ ఎరీనాలో కిడ్స్ ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వి - హెల్త్ కేర్ చీఫ్ మేనేజర్ చిన్నం కృష్ణ, డాక్టర్ ఇ.శ్రీ విద్య, డాక్టర్ తరుణ్ తేజ్, సిహెచ్.పార్వతి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఎఐఆర్‌లో స్వచ్ఛతా హీ సేవాపై జివిఎంసి కమిషనర్ ప్రసంగం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : స్వచ్ఛభారత మిషన్ ఆదేశాల మేరకు దేశమంతా జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలు భాగస్వాములు కావాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆల్ ఇండియా రేడియోలో గురువారం ప్రసంగించారు. స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛత స్వభావం, స్వచ్ఛత సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని ఆయన తెలిపారు. అనంతరం ఆల్ ఇండియా రేడియో అధికారులతో కలిసి 'అమ్మ పేరుతో ఒక మొక్క' అనే నినాదంతో రేడియో స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కను నాటి అందరికీ స్ఫూర్తిని కలిగించారు.

బొలిశెట్టిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఉక్కు కార్మిక సంఘాల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన పార్టీ నాయకులు బొలిశెట్టి సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌కు ఎఐటియుసి విశాఖ జిల్లా కౌన్సిల్ బహిరంగ లేఖ పంపింది. ఈ విషయాన్ని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిజెఎస్.అచ్యుతరావు గురువారం వెల్లడించారు.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT VIZIANAGARAM.
C.M.A.No.3/2021.

Between:
Sri Kolagatla Venkata Naga Thammanna Setty. .....Appellant.
And:
Smt. Karrothu Nirmala and 26 others. .....Respondents.

To:
The addresses of the 12th Respondent:
Sri Sidagam Jagannadha Rao, S/o late Satyanarayana, Plot No.31, Sector-1, MVP Colony, Visakhapatnam.

Please take notice that the above appeal filed by the appellant against you and others, which is posted to **30-09-2024** and you are directed to appear before the said Honourable Court at **10-30 A.M.** either personally or through an advocate, failing which the matter will be decided in your absence with the material available on record.

T.V.SRINIVASA RAO, M.A.BL
Advocate for the Appellant
Advocate & Govt. Pleader
H.No. 13-5-4, Kothapeta,
Vizianagaram

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
E.P.No: 42/2023 in O.S.No. 304/2013

Between:
Soudala Ramu ...D.Hr/Plaintiff
And:
Chinta Srinivasa Reddy ...J.Dr/Defendant

To,
Chinta Srinivasa Reddy, S/o Veereedy, R/at LIG 49/A, Seethammadhara, Opp: Eenadu Office, Visakhapatnam.

పై నెంబర్ అమలు పిటిషన్‌లో DHR తనకు రావసిన సొమ్మును రాబట్టే నిమిత్తం ఈ యొక్క నోటీస్ Schedule సొమ్మును జప్తు చేస్తు పై కోర్టుకు రాబట్టే నిమిత్తం ఈ అమలు పిటిషన్ దాఖలు చేయగా ఇందులో మీరు నోటీస్‌లు తీసుకొనుటకు తప్పించుకొని తిరుగుచున్నందున కోర్టు వారు తే **30-9-2024 దీన ఉదయం గం॥10.30 ని॥ లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మాణం జరిపించడమగునని ఇందు మూలంగా తెలుసుకోవలెను.

SEEARA VIJAYA LAKSHMI
ADVOCATE,
SRIKAKULAM.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P. No. 5/2024

Between:
Avupati Rama Surya Leela Lalitha and two others . . . Petitioners
And:
Tanuku (Avupati) Devi and others . . . Respondents

నోటీసు

ఆవుపాటి శివ సత్యనారాయణ, తండ్రి లేటు రామకృష్ణ, M.V.P.Police Station of Visakahpatnamలో P.C.No.1116 రు గల పోలీసు కాన్సిటేబుల్‌గా పని చేయుచు రోడ్ ఏక్సిడెంట్‌లో తే:02-5-2023దీని చనిపోయెను. చనిపోయిన ఆవుపాటి శివ సత్యనారాయణ యొక్క Death Benefits పిటీషనర్లు మరియు 2,3 రెస్పాండెంట్లుకి చెందాలని సదరు సొమ్ము పైనెంబరు పిటీషనులో 5 మరియు 6 రెస్పాండెంట్లు వద్ద వున్నందున అవి మొత్తము పిటీషనర్లుకి మరియు 2 మరియు 3 రెస్పాండెంట్లుకి చెందేటట్లు Succession Certificate యిప్పించకోరి పై కోర్టులో పిటీషనర్లు పిటిషను దాఖలు చేసుకొనినందున సదరు విషయమై ఇతరులు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నను స్వయంగా గాని లేదా అడ్వకేటుగారి ద్వారా గాని పై కోర్టులో **తే:14-10-2024దీ ఉదయం గం. 10-30 ని॥లు** హాజరై శ్రీకోర్టు వారికి తెలుపకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మాణించడమగునని యిందుమూలంగా తెలుపడమైనది.

Rednam Durga Prasad
Advocate for Petitioners
Anakapalli,

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1475/2022

Between:
State Bank of India, SME Centre Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Radhakrishna Steels & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Radhakrishna Steels,
Rep. by its Prop. Ommi Eswar Rao, D.No.7-8-34/1, Near Electrical Sub Station, Chettivanipalem, Autonagar, Visakhapatnam-530026.
D-2: Ommi Eswara Rao,
S/o.Appalaraju, Hindu, aged 35 years, Prop. of M/s. Radhakrishna Steels, R/at D.No.9-408, Sai Ram Nagar Street, Visalakshinagar, Visakhapatnam-43.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-10-2024** for your appearance on that day at **10:30 A.M.,** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte asper law.

K. VEDAVATHI,
Advocate
Balajinagar, Siripuram,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 651/2023 in O.S.153/2017

Between:
Smt. Ethalapaka Guramma & others ...Petitioners/Plaintiffs
And:
Sri Chuvveti Prasada Rao & 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: Sri Chuvveti Prasada Rao,
S/o. late Somulu,
R/at Behind Amaravathi Chicken Shop,
Old Venkojipalem,
C/o. Appalanarasamma,
Peela Appa Rao's House,
Visakhapatnam-43.

Please take notice that the plaintiffs filed the above suit i.e.O.S.153/2017 on the file of the Hon'ble II Addl. District Judge, Visakhapatnam for partition of the schedule property and subsequently after the death of 2nd plaintiff Monduri Appa Rao, plaintiffs 9 to 12 who are his legal heirs are added under Order XXII Rule 9 of CPC and another petition under Order XXII Rule 3 (1) of CPC numbered as I.A. 650/2023 and 651/2023 and the two applications stands posted **04-10-2024** for your notice.So you are hereby informed to appear before the Hon'ble II Addl. District Judge at Visakhapatnam on **04-10-2024** at **10:30 A.M.,** failing which the matter will be decided as per the records.

(By Order of the Hon'ble Court)
BEVARA SATYANARAYANA,
KARRI (B) DEEPTHI SREE,
Advocates, Visakhapatnam,

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 650/2023 in O.S.153/2017

Between:
Smt. Ethalapaka Guramma & others ...Petitioners/Plaintiffs
And:
Sri Chuvveti Prasada Rao & 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: Sri Chuvveti Prasada Rao,
S/o. late Somulu,
R/at Behind Amaravathi Chicken Shop,
Old Venkojipalem,
C/o. Appalanarasamma,
Peela Appa Rao's House,
Visakhapatnam-43.

Please take notice that the plaintiffs filed the above suit i.e.O.S.153/2017 on the file of the Hon'ble II Addl. District Judge, Visakhapatnam for partition of the schedule property and subsequently after the death of 2nd plaintiff Monduri Appa Rao, plaintiffs 9 to 12 who are his legal heirs are added under Order XXII Rule 9 of CPC and another petition under Order XXII Rule 3 (1) of CPC numbered as I.A. 650/2023 and 651/2023 and the two applications stands posted **04-10-2024** for your notice.So you are hereby informed to appear before the Hon'ble II Addl. District Judge at Visakhapatnam on **04-10-2024** at **10:30 A.M.,** failing which the matter will be decided as per the records.

(By Order of the Hon'ble Court)
BEVARA SATYANARAYANA,
KARRI (B) DEEPTHI SREE,
Advocates, Visakhapatnam,

ఇసుక విధానంపై చిత్తశుద్ధి లేదు : సిఐటియు

నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి -మధురవాడ : ఇసుక విధానంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదంటూ త్రిశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన భవన నిర్మాణ కార్మికులు గురువారం కొమ్మాది కూడలి లేబర్ బజారు వద్ద నిరసన తెలిపారు. ప్లకార్డులు పట్టుకొని నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ ఉపాధ్యక్షులు డి.అప్పలరాజు మాట్లాడుతూ రోజూ పనికోసం కొమ్మాది లేబర్ బజారుకు వచ్చే కార్మికులు ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో పని దొరకక నిరుత్సాహంతో ఇళ్లకు తిరిగి వెళుతున్నారని తెలిపారు. నెల రోజులకు పైబడి భవన నిర్మాణ కార్మికులు పనులకు ఉండటం లేదన్నారు. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ధ్వజమెత్తారు. ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో నిర్మాణాలు పెద్దగా జరగడంలేదని తెలిపారు. ఇసుక ఉచితంగా ఇస్తామన్న ప్రభుత్వం, ఇంత దారుణంగా ధరలు పెరిగినా, ఇసుక దొరకక పోయినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే ఇసుక ధరలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే శనివారం జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యాన రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాజశేఖర్, సంఘం నాయకులు డి.తిరుపతిరావు, వెంకటేష్, పి.ఈశ్వరరావు, పి.ప్రసాద్, డి.త్రినాథ, ఎన్.రాజు, జె.రాము తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

2 వేల లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఏటిగైరంపేట పంచాయతీ శివారు ముంగర్లపాలెం గ్రామ సరిహద్దులో గొలుగొండ ఎస్సై పి.రామారావు తన సిబ్బందితో కలిసి సారా బట్టీలపై దాడులు చేపట్టారు. ఈ నేపథ్యంలో సారా తయారీకి ఉపయోగించే 2వేల లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు.

యువతే దేశ భవిష్యత్

కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్

ప్రజాశక్తి -మధురవాడ: దేశ భవిష్యత్ యువతేనని కేంద్ర సామాజిక న్యాయం, సాధికార శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్ అన్నారు. మధురవాడ మిథిలాపురి ఉడా కాలనీలోని గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్‌ను ఆయన ఎన్ఎపిడిడిఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ వ్యసన విమోచనలో చికిత్స పొందుతున్న యువత, ఇతర రోగులతో మాట్లాడారు. ఇక్కడ చికిత్స పొంది వ్యసనం నుంచి విమోచన పొంది ఇక్కడే పనిచేస్తున్న వారితోనూ, చికిత్సతో నయమైన వారితో ఆయన మాట్లాడారు. చికిత్స తీసుకుంటున్న యువతనుద్దేశించి మాట్లాడుతూ, యువత వ్యసనాలు, మత్తుకు బానిసలు కాకూడదన్నారు. ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యాన చేపడుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు నుంచి విముక్తి కలిగించడానికి ఎన్జీవోలు, బ్రహ్మ కుమారీస్, పండిట్ రవిశంకర్ తదితర సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నట్లు చెప్పారు. దీని కోసం కొన్ని సంస్థలకు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ నిర్వాహకులు ఉమా రాజును అభినందించారు. కేంద్ర మంత్రిని ఇక్కడ చికిత్స పొందుతున్న వారు, సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, తహసీల్దారు పాలికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

20న జాబ్ మేళా

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ సంస్థ ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీ డేటా టెక్నాలజీస్, ట్రెంట్ లిమిటెడ్ (ఏటాటా ఎంటర్ ప్రైజె స్), ఫ్లూయంట్ గ్రిడ్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీల్లో వివిధ స్థాయి ఉద్యోగాల్లో నియమిస్తారని తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్లలోపు ఉండాలని, ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, ఎంబిఎ, బిటెక్, బిఎస్సీ కంప్యూటర్స్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు హాజరుకావొచ్చని పేర్కొన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరై పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ సబ్ స్టేషన్ పరిధి 11కెవి నవోదయ ఫీడర్‌పై మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు జోన్ -3 డిఇ పి.శ్రీనివాసరావు తెలిపారు. కొమ్మాది జంక్షన్, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, రిక్షా కాలనీ, అష్టలక్ష్మి టెంపుల్ ఏరియా, గాయత్రి కాలేజ్ ఉమెన్స్, గాయత్రి కాలేజ్ కో-ఎడ్యుకేషన్, అన్నమరాజునగర్ లే-అవుట్, డిఆర్‌కె.రాజు లే-అవుట్, జిసిసి లే-అవుట్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

5 స్కూలు బస్సులపై కేసులు

ప్రజాశక్తి- ఆనందపురం: నిబంధనలు ఉల్లంఘించిన 5 బస్సులపై కేసు నమోదు చేసినట్లు ఉప రవాణా శాఖ అధికారి రాజబాబు తెలిపారు. ఆనందపురం, మద్దిలపాలెం, ఎన్ఎస్‌టిఎల్, రేవిడి, వేపగుంట, పద్మనాభం, మారికవలస, తగరపువలస, ఇసుకతోట, పెందుర్తి, ఉడా పార్క్ ప్రాంతాల్లో గురువారం ప్రత్యేక బృందాలు స్కూలు, కాలేజీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 5 బస్సులపై కేసులు నమోదు చేసి, 1 బస్సు సీజు చేసినట్లు తెలిపారు.

జూన్ 13 నుంచి నేటి వరకు 100 కేసులు నమోదు చేసి 10 బస్సులను సీజు చేసినట్లు వివరించారు. 46 ఆటోలపై కేసులు నమోదు చేసి ఐదింటిని సీజు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు బి.బాలాజీరావు, రాజారావు, ఎఎంవిఐలు అనిల్ కుమార్, సుమన్ కుమార్, దుర్గాప్రసాద్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు...

1,2,3 తేదీల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న ఆదినారాయణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం అక్టోబర్ 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 1316వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం అక్టోబర్ 1 నుంచి మూడు రోజుల పాటు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని మూడున్నర ఏళ్లుగా ఉక్కు కార్మిక వర్గం దీక్షలు చేపడుతున్నా కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోవడం దుర్మార్గమన్నారు. ఉక్కును కాపాడు కోవడం కోసం రెండు మూడు నెలల్లో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షల్లో ఎఐటియుసి నాయకులు కె.రాజబాబు, జె.రామకృష్ణ, బిఎంఎల్.నాయుడు, వివిఎస్.వరప్రసాద్, దుర్గారావు, జి.ఈశ్వరరావు, పివి.రమణ, మంచాల గోవిందరావు, జి.ఆనంద్, జాన్సన్, మాజీ జెడ్‌పిటిసి బొద్దపు రమణ, కాంగ్రెస్ నాయకులు డి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లు ప్రారంభం

అన్న క్యాంటీన్లను ప్రారంభించి భోజనం చేస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల, గండి బాబ్జీ

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆరిలోవ : జివిఎంసి 9, 13వ వార్డుల పరిధి ఆరిలోవ కాలనీ, సంజయ్‌గాంధీ కాలనీలలో అన్న క్యాంటీన్లను గురువారం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవాడికి పట్టెడన్నం పెట్టే ఈ మహోత్తర కార్యక్రమాన్ని పున్హ ప్రారంభించడం ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి సన్యాసిరావు, పొత్రకండ ధర్మారావు, మజ్జి రమణి, సురేష్, నల్లని వరలక్ష్మి, బుడుమూరు గోవింద్, ఒమ్మి అప్పలరాజు, ముగడ రాజారావు, పొలారావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 94, 96 వార్డుల్లో అన్న క్యాంటీన్లను గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం పేదవాడికి అన్నం పెట్టకుండా ఆపేసిన క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జి, 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత, 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక జంక్షన్‌లో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం రాత్రి ప్రారంభించారు. క్యాంటీన్‌లో ఆయన భోజనం చేశారు. భోజనానికి వచ్చిన వారికి స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పి.ప్రేమప్రసన్న, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -యంత్రాంగం

మధురవాడ : జివిఎంసి జోన్-2 కమిషనర్‌గా పి.సింహాచలం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జోన్ పరిధిలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. వీధిదీపాలు నిర్వహణ, తాగునీరు, పారిశుధ్యం తదితరాలపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు.

గాజువాక : గాజువాక జోనల్ కమిషనర్‌గా బిఆర్ఎస్ శేషాద్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జోనల్ ఆఫీస్ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు కార్పొరేటర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్వర్ణశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్రమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు 9 దఫాలుగా కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. ఆసక్తి ఉన్న పేద మహిళలు ఈ శిక్షణ కేంద్రంలో చేరి ఉచితంగా శిక్షణ పొందవచ్చని చెప్పారు. ఆర్థికంగా స్వయం ఉపాధి పొందేందుకు ఈ తరహా శిక్షణా తరగతులను వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

ఓటరు నమోదు సర్వే వేగవంతం చేయాలి

- బూత్ లెవెల్ అధికారులతో సమావేశం

ప్రజాశక్తి -ఆనందపురం: ఓటర్ నమోదు సర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్లు ఆదేశించారు. భీమిలి నియోజకవర్గంలో 348 మంది బూత్ లెవెల్ అధికారులతో ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఆనందపురం, భీమిలి, పద్మనాభం రెవెన్యూ అధికారులు, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

భీమిలి నియోజకవర్గం మొత్తంగా సుమారు 3 లక్షల 60 వేల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. సర్వేలో సాంకేతిక లోపాలు ఉంటే సవరణ చేసుకునేలా చేయాలని, గడపగడపకు వెళ్లి మరణించిన ఓటర్లను వెంటనే తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి, పద్మనాభం తహశీల్దార్లు రామారావు, ఆనందకుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు, ఆనందపురం డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, గ్రామ కార్యదర్శులు, విఆర్ఒలు, బూత్ లెవెల్ అధికార్లు పాల్గొన్నారు.

జివిఎంసి అదనపు కమిషనర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రేలంగి సోమన్నారాణను చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ ప్రతినిధులు గురువారం జివిఎంసి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. చినగదిలి బాబా ఆలయ గౌరవచైర్మన్‌గా రెండు దశాబ్దాలకుపైగా ఆలయ అభివృద్ధికి సోమన్నారాయణ సేవలందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు, చీఫ్ సెక్రటరీ ఆర్ఎ.పాత్రో, సభ్యులు ఉంగరాల స్వామి, జగదీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

6న జర్నలిస్టుల దసరా సంబరాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఎపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన అక్టోబర్ 6వ తేదీన దసరా సంబరాలను నిర్వహించనున్నట్టు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షుడు పి.నారాయణ్ తెలిపారు. అక్కయ్యపాలెంలోని ప్రైవేట్ హోటల్‌లో గురువారం మూడు యూనియన్ల కార్యవర్గాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం వివరాలను శ్రీనుబాబు, నారాయణన్ వెల్లడించారు. 6వ తేదీ ఉదయం అల్పహారంతో దసరా సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం నగరానికి చెందిన వివిధ సంస్థల కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం లక్కీడిప్ ఉంటుందన్నారు. అనంతరం విందుతో పాటు మిఠాయిల పంపిణీ ఉంటుందని తెలిపారు. ఏటా మాదిరిగానే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు దసరా సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు ఎ.సాంబశివరావు, డి.రవికుమార్, పితాని ప్రసాద్, ఇరోతి ఈశ్వరరరావు, మధన్, జగన్‌మోహన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మతి చెందిన సాయిరాం పార్లర్ అధినేత తాళ్లురి సత్యనారాయణ, ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు తండ్రి అప్పారావు, ఆంధ్రప్రభ దినపత్రిక సర్క్యులేషన్ అధికారి రావుకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎస్‌సిల భూములకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : అసైన్డ్ భూములు ఫ్రీహోల్డ్ కాకముందే జరుగుతున్న ఇన్‌సైడ్ ట్రేడింగ్ నుంచి ఎస్‌సిల భూములకు రక్షణ కల్పించాలని జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు వి.రామచందర్‌కు విదసం ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. విశాఖ పర్యటనలో ఉన్న రామచందర్‌ను విదసం ఐక్య వేదిక ప్రతినిధులు పోర్టు గెస్ట్ హౌస్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతంపై కమిషన్‌కు వివరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన జిఒ 596ను కొందరు అధికారులు, రాజకీయ పెద్దలు దుర్వినియోగం చేసి ఎకరా రూ.10 కోట్లు విలువైన భూములను రూ.10 లక్షలకు కొట్టేశారని, ఫ్రీ హోల్డ్ అసైన్డ్ భూములు అమ్మకాల్లో దళితులు మోసానికి గురై నష్ట పోయారని, ఈ వ్యవహారంపై కమిషన్ విచారణ జరిపి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

దీనిపై కమిషన్ స్పందిస్తూ అడంగల్‌లో అసైన్డ్‌దారుల పేర్లు ఉండి రోజులు వ్యవధిలోనే త్వరిత రిజిస్ట్రేషన్ జరిగి ఎవరైనా మోసపోయి ఉంటే కమిషన్ వద్దకు వివరాలతో వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోడదాసి సుధాకర్, జాజి ఓంకార్, బల్ల కుమార్, కస్తూరి వెంకటరావు, రవిశేఖర్, యుఎస్ రాజు, గుడాల ఈశ్వరరావు, సంతోష్, అఖిల్ తదితులు పాల్గొన్నారు.

గీతం పరిశోధకులకు ఫైజర్ ఫెలోషిప్

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ద్వారా పిహెచ్‌డి స్కాలర్‌లుగా నమోదు చేసుకుని ఔషధ అధ్యయనాలు జరిపే పరిశోధకులకు ప్రముఖ ఔషధ సంస్థ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఫెలోషిప్‌లను అందించనుంది. ఈ మేరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫైజర్ సంస్థలు గురువారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఔషధ అధ్యయనాలు ప్రోత్సహించడానికి ఈ విద్యా గ్రాంటు ఏంతో ఉపకరిస్తుందని ఫైజర్ సంస్థ ఉపాధ్యక్షుడు మురళీధర శర్మ పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా ఇప్పటికే ఫైజర్ సంస్థ గ్రామీణ బాలికల కోసం ప్రత్యేక కోర్సు రూపొందించి శిక్షణ ఇస్తున్నదని తెలిపారు. కాగా కార్యక్రమంలో గీతం పరిశోధన విభాగం డైరక్టర్ డాక్టర్ వి.నండూరి సత్యనారాయణ, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాస్, గీతం రీసెర్చి డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ లుబ్జా నిహర్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు గౌరీ సంక్షేమ సేవా సంఘం సహాయం

ప్రజాశక్తి -గోపాలపట్నం : విజయవాడ వరద బాధితుల సహాయం కోసం మురళీనగర్ శ్రీ గౌరీ సంక్షేమ సేవా సంఘం రూ.25,516 విరాళాన్ని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుకు వారి కార్యాలయంలో సంఘం ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్ల రమణ, కార్యదర్శి పొలమరశెట్టి చిన్న మాట్లాడుతూ, తమ వంతు సహకారంగా ఈ చిన్న మొత్తాన్ని ఎమ్మెల్యే గణబాబు ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ దాడి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు పిల్లా హెచ్‌ఎస్‌ఆర్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి -ములగాడ : కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్‌చేశారు. సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన వెంకన్నపాలెంలోని యూనియన్ కార్యాలయంలో 'కార్మిక సమస్యలు- ప్రభుత్వ విధానాలపై' గురువారం సదస్సు నిర్వహించారు. ముందుగా సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ, ప్రజాగాయకుడు, రచయిత జి.సన్యాసిరావు చిత్రపటాలకు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జగ్గునాయుడు, లక్ష్మణమూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పర్మినెంట్ స్వభావం గల పోస్టుల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదేళ్లకోసారి జిఒలను సవరించాల్సి ఉన్నా ప్రభుత్వాలు ఆ పనిచేయడంలేదని తెలిపారు. పర్మినెంట్ స్వభావం గల పనులు చేస్తున్న జివిఎంసి కార్మికులను ఇంతవరకు పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల సమస్యపై దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యాన ఈ నెల 30న మహాధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా నాయకులు ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, నరేంద్రమోడీ ప్రభుత్వం గత పదేళ్ల నుంచి కార్మిక హక్కులను కాలరాస్తూ, కంపెనీ యజమానులకు అనుకూలంగా చట్టాలు చేస్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వరంగ పరిశ్రమల వద్ద సమస్యలపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీసవేతనాలను జిఒ ప్రకారం చెల్లించలేదని, ఇఎస్‌ఐ, పిఎఫ్, బోనస్, ప్రతి నెలా జీతాలు, పని నుండి తొలగించిన కార్మికులకు ఫైనల్ సెటిల్‌మెంట్, ఉద్యోగ భద్రత, సేఫ్టీ సౌకర్యాలు ఇవేవీ కంపెనీలో కాంట్రాక్టర్లు అమలు చేయడంలేదని, పరిశ్రమలు, సంస్థల యాజామాన్యాలు పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టే మహాధర్నాలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్ల కార్యదర్శి జి.నరేష్, జివిఎంసి జోన్ అధ్యక్షులు కె.రమణ, నాగేశ్వరరావు (కోరమండల్), సిఐటియు జోన్ నాయకులు పి.పైడిరాజు, అధిక సంఖ్యలో వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌కెఎస్‌వి.కుమార్

సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి

సంతాప సభలో జగ్గునాయుడు

సంతాప సభలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

ప్రజాశక్తి -గాజువాక : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు అన్నారు. భెల్ సిఐటియు ఆధ్వర్యాన సబ్ పోస్టాఫీసు వద్ద సీతారాం ఏచూరి సంతాప సభను గురువారం నిర్వహించారు. ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం జగ్గునాయుడు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు సిపిఎం, కాంగ్రెస్ కలిసి ఇండియా బ్లాక్‌ను ఏర్పాటుచేయడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. దాని ఫలితంగానే బిజెపికి సాధారణ మెజార్టీ కూడా రాకుండా పోయిందని చెప్పారు. యుపిఎ -1 ప్రభుత్వ హయాంలో సీతారాం ఏచూరి రూపొందించిన అంశాల్లో భాగంగా షిప్ యార్డును డిఫెన్స్‌లో విలీనం, బిహెచ్‌పివిని భెల్‌లో విలీనం చేసినట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న కమ్యూనిస్టులు, సోషలిస్టులతో సంబంధాలు మెరుగుపరచడానికి కృషి చేశారన్నారు. దోపిడీ లేని సమాజం, కార్మిక వర్గాల ఐక్యత కోరుకునే వ్యక్తి ఏచూరి అని తెలిపారు. ఆయన మార్గాన్ని మనం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం కోసం సీతారాం ఏచూరి ఎక్కువగా శ్రమించే వారిని తెలిపారు. భెల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జిటిపి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో స్వామినాథన్, భెల్ ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, భెల్ గుర్తింపు యూనియన్ నాయకులు పివిఎం.రాజు, పబ్లిక్ సెక్టర్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, కె.సంతోషం, జె.శ్రీలక్ష్మి, పి.శేషారత్నం, సుభద్ర, జి.మణి, సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు, సిఐటియు నాయకులు ఎస్.జగన్నాథరావు, నారపరెడ్డి, కె.కిరీటం, పివైవివి.రమణారావు, సుబ్బన్న, ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కొల్లి దేవుడు, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

గీతంలో మూట్‌కోర్టు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మధురవాడ : న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత నాలుగేళ్లుగా జాతీయ స్థాయిలో గీతం వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు డాక్టర్ ఎమ్‌వివిఎస్.మూర్తి పేరుతో నిర్వహిస్తున్న మూట్ కోర్టు పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. గీతం స్కూల్ ఆఫ్ లా మూట్, అడ్వకసీ కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 22వ తేదీ వరకు వర్చ్యువల్ విధానంలో జరగనున్న ఈ పోటీలను సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ఏడాది క్రిమినల్ జస్టిస్ ప్రత్యేకించి యాంటీ కరప్షన్‌లా పై విద్యార్థులకు పోటీలు నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడానికి యువ న్యాయవాదులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, కేసులను లోతుగా అధ్యయనం చేయాలని, ధర్మాన్ని పరిరక్షించాలని కోరారు. కృత్రిమ మేధ వంటివి న్యాయవాద వృత్తిని రానున్న సంవత్సరాలలో ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. మూట్‌కోర్టుల ద్వారా న్యాయ విద్యార్థులలో నైపుణ్యాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

గీతం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ, అవినీతి కారణంగా అభివృద్ధి ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరడం లేదని, దేశ అభివృద్ధి కుంటు పడుతోందని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే యువత ఈ పరిస్థితిలో మార్పు తేవాలన్నారు.

గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో పాటించాల్సిన మెళకువలపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు, వాదోపవాదాలపై న్యాయస్థానంలో ప్రవేశించే యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ మూట్ కోర్టు పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 22వ తేదీన జరిగే ఫైనల్స్‌లో విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతి అందజేస్తామన్నారు. పోటీల వివరాలను మూట్ కోర్టు పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్ వర్ధమాన్ పావ వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 300 మంది న్యాయ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనున్నారని ఆయన తెలిపారు.

నేడు అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం రైతు బజారు సమీపంలోనూ, బాజీ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను శుక్రవారం ప్రారంభించనున్నారు. గోపాలపట్నం రైతు బజార్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 7.30 గంటలకు, బాజీ జంక్షన్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను మధ్యాహ్నం 12.30 గంటలకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించనున్నారు.

ఎస్‌ఐలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-యంత్రాంగం

మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం శాంతి భద్రతల ఎస్‌ఐగా కె.భాస్కరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ఈయన 4వ పట్టణ నేరవిభాగం స్టేషన్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ 3వ పట్టణ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

భీమిలి ఎస్‌ఐగా గౌరి భాధ్యతలు స్వీకరణ

భీమునిపట్నం : స్థానిక పోలీస్‌స్టేషన్ శాంతి భద్రతల విభాగం ఎస్‌ఐగా ఎన్.గౌరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఎండాడ మహిళా పోలీస్ స్టేషన్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎం.పైడిరాజు విశాఖ రేంజ్‌కు బదిలీ అయ్యారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచాలి : ఎంఇఒ

ప్రజాశక్తి -భీమునిపట్నం : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఇఒ-1 ఎం.శివరాణి ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక జివిఎంసి పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా జివిఎంసి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన పాఠశాల సముదాయ సమావేశం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా శివరాణి మాట్లాడుతూ, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అందుబాటులో ఉన్న బోధనాభ్యాసన సామగ్రిని ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. పాఠశాలకు సక్రమంగా రాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి అర్బన్, రూరల్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెజ్, ఫార్మా కార్మికులకు భద్రత కల్పించాలి

సిపిఎం బైక్‌యాత్రలో జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

అనకాపల్లిలో సాగుతున్న సిపిఎం కార్మిక రక్షణ బైక్‌యాత్ర

ప్రజాశక్తి- అచ్యుతాపురం, అనకాపల్లి, మునగపాక, పరవాడ : సెజ్, ఫార్మా పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకు సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 16 నుంచి 20 వరకూ తలపెట్టిన రక్షణ యాత్ర బైకు ర్యాలీ గురువారం నాలుగో రెండో రోజుకు చేరింది. అచ్యుతాపురం, అనకాపల్లి, మునగపాక మండలాల్లోని పలు గ్రామాల్లో సాగిన యాత్రలో స్థానిక ప్రజలను కలుస్తూ, ఫార్మా ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ముందుకుసాగారు. సిపిఎం యాత్రకు అడుగడుగునా ప్రజలు, కార్మికుల నుంచి ఘన స్వాగతం లభించింది. గురువారం సిపిఎం మోటార్ సైకిల్‌యాత్ర ఎస్ఇజెడ్ కాలనీ, పూడి పునరావాస కాలనీ, అచ్యుతాపురం జంక్షన్, చౌడపల్లి, కొండకర్ల, హరిపాలెం, తిమ్మరాజుపేట గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో లోకనాథం మాట్లాడుతూ ప్రభుత్వాలు, పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం ఫలితంగా జీవనోపాధికి పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల ప్రాణాలకు భద్రత, రక్షణ కల్పించాలని ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలన్నీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. కుటుంబ పోషణకు ప్రాణాలను ఫణంగా పెట్టి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ లేకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ లోటును పరిహారం చెల్లిస్తే సరిపోతుందాయని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ప్రమాదాలపై దర్యాప్తు నివేదికలను బహిర్గతం చేయాలన్నారు. పరిశ్రమలకు భూములిచ్చిన నిర్వాసిత కుటుంబీకులకు ఆయా కంపెనీల్లో ఉద్యోగ, ఉపాధి కల్పన నీటిమూటలా మారడంపై ఆవేదనవ్యక్తం చేశారు. భవిష్యత్‌లో పరిశ్రమల్లో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని, ఈ మేరకు కార్మికుల కుటుంబాలకు భరోసానివ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో భద్రతా చర్యలపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. 17మంది మృతికి కారణమైన ఎసెన్షియా యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు అచ్యుతాపురం జంక్షన్‌లో సిపిఎం కార్మిక రక్షణయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు వస్తారన్నారు. బైక్‌ర్యాలీలో జి కోటేశ్వరరావు ఆర్.శంకరరావు, వివి శ్రీనివాసరావు, ఆర్ రాము, కర్రి అప్పారావు, కె రామ సదాశివరావు, కె సోమ నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, బుద్ధ రంగారావు, చిరంజీవి, ఎస్.రామానాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు దిగి రాకుంటే గుణపాఠం తప్పదు

అనకాపల్లి : పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించకపోవడం వల్లే ప్రమాదాల్లో కార్మికులు బలవుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు దిగొచ్చి, తగు

అచ్యుతాపురంలో మాట్లాడుతున్న లోకనాథం

రక్షణ చర్యలు చేపట్టకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బైపాస్ జంక్షన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథంకు పూలమాల వేసి, బైక్‌యాత్ర బృందంపై పూలవర్షం కురిపించి, ముఠా కార్మికులు, సిపిఎం నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా నెహ్రూ చౌక్, బాలకృష్ణ బస్ స్టాప్, పార్క్ సెంటర్, సంత బయలు మీదుగా తోటాడ వరకు ర్యాలీ సాగింది.

సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన బైపాస్ రోడ్‌లోనూ, గవరపాలెం శాఖ కార్యదర్శి పెంటకోట శ్రీనివాసరావు అధ్యక్షతన పార్క్ సెంటర్ వద్ద నిర్వహించిన సభల్లో కె.లోకనాథంతోపాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు రొంగల శంకరరావు మాట్లాడారు. సెజ్, ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు 20వేల ఎకరాలిచ్చిన నిర్వాసిత రైతులకు, ఫార్మా కార్మికులకు రక్షణకు కంపెనీలు ఉన్న ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలు, స్పెషల్ బర్న్ వార్డ్ లు ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రమాద సమయంలో విశాఖ, అనకాపల్లి ఆసుపత్రులకు బాధితులను తరలించి వైద్యం అందించేలోగానే వారు మృత్యువాత పడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెజ్‌లు ఏర్పాటు సమయంలో ఇచ్చిన హామీ మేరకు 75శాతం ఉద్యోగాలను స్థానికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రాజు, కె. తేలయ్య బాబు, బి.ఉమామహేశ్వరరావు, బి.నూక అప్పారావు, మామిడి రమణ, శివాజీ, డి.డి వరలక్ష్మి పాల్గొన్నారు.

నేడు అచ్యుతాపురం సభను జయప్రదం చేయండి

మునగపాక: ఫార్మా సెజ్ కార్మికులకు భద్రత కల్పించాలనే లక్ష్యంతో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్షణ యాత్ర ముగింపు సందర్భంగా గురువారం అచ్యుతాపురంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపు నిచ్చారు.మునగపాక చేరుకున్న సిపిఎం బైక్‌యాత్రకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ప్రభుత్వం, పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యం వల్లే అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా ఇతర పరిశ్రమల్లో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా యన్నారు. పరిశ్రమల్లో భద్రతకు ప్రభుత్వాలు, యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివి శ్రీనివాసరావు, శంకరరావు, శివాజీ, నాయనబాబు, వరలక్ష్మి పాల్గొన్నారు.

తాచేరు వంతెనపై రాకపోకలు పునరుద్ధరణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి -వడ్డాది : తాచేరు వంతెన వద్ద డైవర్షన్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, గురువారం నుంచి రాకపోకలు పునరుద్ధరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయరామరాజు పేట, తాచేరు వంతెన కల్వర్టు కొట్టుకుపోవడంతో వాహనరాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దీనిపై ఈ నెల 15న ప్రజాశక్తిలో 'కొట్టుకుపోయిన డైవర్షన్‌తో రాకపోకలకు ఇక్కట్లు' శీర్షికతో వార్త వెలుగులోకి తేగా, సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. వంతెన వద్ద డైవర్షన్ రోడ్డుకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి పటిష్టం చేశారు. గురువారం.నుంచి వాహనాలు రాకపోకలకు అనుమతించారు. దీంతో పాడేరు, అనకాపల్లి, విశాఖ, చోడవరం ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు ఆనందం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి- దేవరాపల్లి : విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన మండలంలోని ములకలపల్లి గ్రామానికి చెందిన వడగంట్ల యశ్వంత్ కుటుంబాన్ని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన సహాయాన్ని వెంటనే వచ్చేటట్టు కృషి చేస్తానహామీ ఇచ్చారు అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సూర్యనారాయణ చరకాన సూర్యనారాయణ పోతలపాతం నాయుడు బండారు రామారావు కోమార బాబురావు చల్ల నానాజీ,జి నాయుడు బాబు సోమిరెడ్డి గోవింద పెంటకోట అప్పలనాయుడు కర్రి నాయుడు రెడ్డి బలరాం, మాజీ ఎంపిటిసి సింహాచలం నాయుడు పాల్గొన్నారు

వంద రోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష

మాట్లాడుతున్న జెసి జాహ్నవి

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమావేశంలో యాక్షన్ ప్లాన్ వివిధ శాఖల లక్ష్య సాధనలో పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 15 రోజులకూ ఒకసారి నిర్దేశిత లక్ష్యాలు సాధించడంలో వివిధ శాఖల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కొన్ని శాఖల పనితీరు మెరుగుపరచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈనెల 20 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సమీక్షలో సిపిఒరామారావు, హౌసింగ్ పీడీ వై. శ్రీనివాసరావు, డిఎంహెచ్ఒ డాక్టర్ బాలాజీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల సమస్యలపై వినతి

సుగర్స్ ఎండికి వినతి పత్రం అందిస్తున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి -చోడవరం : చోడవరం సుగర్ ఫ్యాక్టరీ రైతులకు ప్రస్తుత సీజన్లో చెరకు మద్దతు ధరను టన్నుకు రూ.3500గా ప్రకటించి ఇవ్వాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పివిఎస్ఎస్ రాజు డిమాండ్ చేశారు. గురువారం గోవాడ సుగర్స్ ఎండి వి సన్యాసినాయుడికి వినతపత్రం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు చెరకు బకాయిలను, కార్మికులకు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు చెరకు రైతులకు ఎరువులను, చెరకు దవ్వను సబ్సిడీపై అందజేయాలన్నారు ఫ్యాక్టరీని ఆదుకోవడానికి అవసరమైన ఆర్థిక వనరులను ప్రభుత్వం నుంచి మంజూరుకు సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలుస్తామన్నారు. రాష్ట్రంలో సహకారంగంలో నడుస్తున్న ఏకైక ఫ్యాక్టరీ గోవాడ సుగర్స్‌ను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పరావు , మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలనాయుడు, డిఎస్ నాయుడు, మైచర్ల నాయుడు, చోడవరం పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్, బిసి సెల్ కన్వీనర్ దాడి వెంకట అప్పారావు, ఆడారి రమణ నాయుడు ,పీలా మహేష్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బిజెపి నాయకుడు తన్విందర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోడీ తీవ్రవాద పాలనకు కొమ్ము కాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణం తన పొత్తును విరమించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు (హసిని వర్మ), నగర నాయకులు కస్తూరి వెంకటరావు, సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫర్వీన్ ఖాన్, 43వ వార్డు అధ్యక్షులు జి.ఫాతిమా పాల్గొన్నారు.

అనకాపల్లి : రాహుల్ గాంధీపై ఎన్‌డిఎ కూటమి నేతల అనుచిత వ్యాఖ్యలపై మార్కెట్ యార్డులోని మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు శాంతియుత నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్‌పి దీపికకు ఎన్డీఏ కూటమి నాయకులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణ చూసి

మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

ఓర్వలేక బిజెపి, శివసేన (షిండే) వర్గం నాయకులు దారుణమైన దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కూటమి నాయకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గూనూరు వెంకటరావు,మలపురెడ్డి కోటేశ్వరరావు, బోయిన భాను మూర్తి యాదవ్, కాళ్ళ సత్యనారాయణ,కత్తెర శ్రీధర్,తుట్టా రమణ, పడాల కొండల రావు, బుద్ద కిషోర్,ఆర్ ఆర్ నాయుడు, విన్నకోట రాము, పొలమర శెట్టి ఆది మూర్తి, సేనాపతి రాజు, కె వి మాణిక్యం, రామారావు, చిన బాబు, గజ్జాలు, సంజీవ్ పాల్గొన్నారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని 2023-24 సంవత్సరానికి అవార్డులకు అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్‌సైట్ www.aptourism.gov.inనుంచి డౌన్‌లోడ్ చేసి, పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలని, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు!

ప్రజాశక్తి -అనకాపల్లి : కాలం చెల్లిన బస్సులను తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఆరోపించారు.గురువారం సంఘ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ, ప్రైవేట్ బస్సుల కండిషన్ చెకేచేసే అధికారులు ఎక్కడ అని ప్రశ్నించారు. బుధవారం బవులవాడ జంక్షన్‌లో బ్రాండిక్స్ బస్‌కు స్టీరింగ్ ఊడిపోయి చోటుచేసుకున్న ప్రమాదం నిర్వాహణ, పర్యవేక్షణలో నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సమావేశంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్,ప్రధానకార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, బొబ్బిలి గోవిందరాజులు, ముగడా అప్పారావు, వాసుపల్లి తాతయ్యలు, సరిసా చిరంజీవి, ఉప్పల సాయి, సత్యసాయిబాబా, బర్నికాన శ్రీను పాల్గొన్నారు.

ఉత్సాహంగా మండలస్థాయి స్కూల్ గేమ్స్

ప్రజాశక్తి - కశింకోట : కశింకోట బాలికల హైస్కూల్లో మండలస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలు గురువారం ఉత్సాహంగా సాగాయి. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించగా, మండలంలోని 13 హైస్కూల్స్ నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్‌ఎం ఎం.ఎస్. స్వర్ణకుమారి, పి. డి పెంటకోట కమల, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. అండర్-14,17 విభాగాల్లో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్, చెస్ యోగ, రన్నింగ్ పోటీలను నిర్వహించగా, మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారిని నియోజకవర్గ స్థాయిస్కూల్ గేమ్స్‌కు ఎంపిక చేయనున్నారు.

సబ్బవరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ -14, 17 విభాగంలో బాల, బాలికలకు

కశింకోటలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

ఆటలపోటీలు, ఎంపికలు నిర్వహించనున్నట్లు మండల కోఆర్డినేటర్ అబ్దుల్ రెహమాన్ ప్రకటనలో తెలిపారు. ఆరిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 21న బాలురకు, 23 న బాలికలకు కబడ్డీ, ఖోఖో,వాలీబాల్,యోగా, చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించి, పెందుర్తి నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హులను ఎంపిక చేస్తామన్నారు. హెచ్‌ఎం ఎం.ఎన్.మల్లేశ్వరరావు, పిఇటి చందనవర్మ పాల్గొన్నారు.

కోటవురట్ల: స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద పాములవాక, జల్లూరు, వెంకటాపురం, కోటవరట్ల హైస్కూల్ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం లక్ష్మి, పిఇటి గణేష్ మాట్లాడుతూ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్, చెస్, షటిల్ పోటీలను నాలుగు రోజులపాటు నిర్వహించి, ప్రతిభ చూపిన వారితో నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామన్నారు.

నాతవరం: జడ్పీహెచ్ హైస్కూల్లో మండలస్థాయి క్రీడా పోటీలను గురువారం మండల విద్యాశాఖ అధికారి 2 కే.వరహాలు బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కాపారపు అప్పలనరస, సర్పంచ్ గొల్లగాని రాణి, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిటికెల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు టి.రవిశంకర్, ఎంపీటీసీ కరకర రేణుక పాల్గొన్నారు.

గంజాయిపై పటిష్ట నిఘా

ఆర్‌టిసి ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

ప్రజాశక్తి - యలమంచిలి : గంజాయి నియంత్రణలో భాగంగా యలమంచిలిలోని ట్రాన్స్‌పోర్ట్, పార్శిల్ సర్వీసు కార్యాలయాల్లో పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో గురువారం ముమ్మర తనిఖీలు చేశారు. ఆర్‌టిసి కాంప్లెక్స్, కోర్డుపేటలోని పార్శిల్ సర్వీస్ కార్యాలయాలను సిఐ ధనుంజరావు ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. గంజాయిపై సమాచారం అందించి సహకరించాలని కోరారు.. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సావిత్రి పాల్గొన్నారు.

200 మందికి ఉచిత కంటి పరీక్షలు

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని గాలివలస గ్రామంలో గురువారం ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 200 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, 26 మందిని కేటరాక్ట్ ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. అలాగే స్థానిక యూపీ స్కూల్ విద్యార్థులకుకంటి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు బి మంగపతి బివి రమణమూర్తి ఆప్తమాలజిస్టులు మానస, ఇందు, సాయి పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం అమలుకు కృషి చేయాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ అన్నారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. వచ్చేనెల 15 నాటికి జిల్లాల్లో స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్రకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాలున్న జిల్లాల్లో మత్స్య సంపద వృద్ధికి ప్రణాళికలు ఉండాలని పలు సూచనలు చేశారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అనకాపల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

చెత్త నుంచి సంపదతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి- మునగపాక: సంపద తయారీ కేంద్రాల ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చునని డిపిఆర్‌సి వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పాటిపల్లి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా పారిశుద్ధ్య పరిరక్షణతోపాటు, పంచాయతీలకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. దీనికి గ్రామాల్లోని ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మన్మధరావు, ఇఒపిఆర్‌డి వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ ఆడారి కృష్ణవేణి, గ్రామ పెద్దలు ఆడారి త్రిమూర్తులు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరుపై హర్షం

మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబుకు క్షత్రియ సంక్షేమ సమితి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : గత ఎన్నికలకు ముందు క్షత్రియ సంక్షేమ సమితికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనకాపల్లి ఏరియా రాజపుత్ర సమాజ్ (క్షత్రియ సంక్షేమ సమితి) అధ్యక్ష కార్యదర్శులు డి.వి.జగన్నాథరాజు, పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి పిఎస్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం అనకాపల్లి హోటల్ విజయా రెసిడెన్సీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌కు మన్యం వీరుడు అల్లూరి పేరు పెడతామని ప్రకటించి బుధవారం క్యాబినెట్ సమావేశంలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలో క్షత్రియులకు అల్లూరి స్మృతివనం ఏర్పాటు చేయాలని, నిరుపేద క్షత్రియులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా రూ.50 కోట్ల నిధి ఏర్పాటు చేయాలని కోరారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో ఒక టెర్మినల్‌కు పివిజి.రాజు పేరు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరామన్నారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ డివివి గోపాలరాజు, మాజీ జెడ్పిటిసి పూసపాటి భరత్ బాబు, బిఎస్ఆర్‌వి వర్మ, ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు గణపతిరాజురాజా, మాజీ సర్పంచ్ ఉప్పలపాటి మధుబాబు, పాకలపాటి రాజబాబు, కొప్పెర్ల శ్రీనివాసరాజు, దాట్ల బాబు, చేకూరి సుధాకర్‌రాజు, ఆర్‌టిసి వర్మ, చేకూరి బాలరాజు, డి శ్రీనివాసరాజు, పెనుమత్స సతీష్ వర్మ, కనుమూరి నానాజీ రాజు, చేకూరి వెంకటపతి రాజు, కుచ్చెర్లపాటి రామకృష్ణంరాజు, వేజర్ల వర్మ, రాజేష్ వర్మ, పెనుమత్స వెంకటేశ్వరరాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ కేంద్రాల్లో వైద్యసేవల పరిశీలన

వెల్‌నెస్ కేంద్రాలను సందర్శించిన టాస్క్‌ఫోర్స్ బృందం

ప్రజాశక్తి-అనకాపల్లి : కశింకోట పిహెచ్‌సి, అనకాపల్లి మండలం పరిధిలోని కొత్తూరు -2 రామాపురం హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను జిల్లా టాస్క్‌ఫోర్స్ కమ్యూనిటీ టీమ్ గురువారం సందర్శించింది. చైల్డ్ సర్వీసెస్, గర్భిణులకు సేవలు అన్ని అందుతున్నాయా లేదా అన్ని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో పిల్లలందరికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారా లేదాయని ప్రశ్నించారు. పాఠశాలలకు వెళ్లి మరల హిమోగ్లోబిన్ టెస్ట్ చేసి, ఎఎన్ఎం దగ్గరవున్న రికార్డ్ లో వున్నా రీడింగ్, ఇప్పుడు టెస్ట్ చేసిన తరువాత వచ్చిన రీడింగ్ సరిపోల్చుకున్నారు. అలాగే ఫీల్డ్‌కు వెళ్లి దేవీనగర్‌లో ఒక గర్భిణికి హిమోగ్లోబిన్ పరీక్షచేసి, రికార్డులోని వివరాలతో సరిపోల్చి సంతృప్తి చెందారు. మాతాశిశుసంరక్షణ సేవలు, గర్భిణులు, స్కూల్ పిల్లలకు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లూసి ప్రోగ్రామ్ ఆఫీసర్ జగదీష్, డిపిఎంఓ ఎస్ ఓ రామచంద్రావు, డిపిహెచ్ఎన్ఓ నాగమణి, సత్యనారాయణ, విజయలక్ష్మి, పారామెడికల్ సిబ్బంది, ఎమ్ఎల్‌హెచ్‌పి, ఆశాలు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగం కోసం ధర్నా

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం విద్యుత్ సబ్ స్టేషన్లోని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగం కోసం బుచ్చయ్యపేట, ఆర్.భీమవరం గ్రామాల టిడిపి నాయకులు, ప్రజలు రోడ్డెక్కారు. ఇక్కడ షిఫ్ట్ ఆపరేటర్‌గా తొమ్మిదేళ్ల పనిచేసిన ఆర్.భీమవరానికి చెందిన రొంగలి నర్సింగరావు అనారోగ్యంతో మృతి చెందగా, ఆ స్థానంలో అధికార పార్టీ రాజకీయ పైరవీలతో స్థానికేతరుడైన దొండపూడికి చెందిన వ్యక్తిని విద్యుత్ శాఖాధికారులు నియామకం చేశారని మృతుని భార్య రామలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. .తమకు కాదని వేరే వ్యక్తిని ఎంపిక చేయడంపై నర్సింగరావు భార్య రామలక్ష్మి సబ్ స్టేషన్ వద్ద గ్రామస్తులతో కలిసి గురువారం ధర్నా చేశారు. తమకు జీవనాధారం లేదని, షిఫ్ట్ ఆపరేటర్‌గా తమ కుటుంబసభ్యులకే అవకాశం కల్పించాలని నర్సింగరావు భార్య రామలక్ష్మి కన్నీటి పర్యంతమైంది. గతంలోనే ఎమ్మెల్యే రాజు, స్థానిక గ్రామ పెద్దలు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు. ఆమెకు మద్దతుగా మాజీ సర్పంచులు మలిరెడ్డి బుజ్జి, కోట సత్యనారాయణ, ఎంపీటీసీ శ్రీను, మాజీ ఎంపీటీసీ వెలంకాయల అప్పలనాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

ధర్నా శిబిరంలో మృతుని భార్యకు మద్దతుగా గ్రామపెద్దలు

స్వచ్ఛందంగా పూడికల తొలగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామ వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘ సభ్యులు, అభ్యుదయ రైతుల సహాయ సహకారాలతో ఆనకట్ట దగ్గర ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూడుకుపోయిన చెట్లు, మట్టిని స్వచ్ఛందంగా తొలగించారు. కార్యక్రమంలో వ్యవసాయదారుల సంఘం సెక్రటరీ పథకం శెట్టి బలరాం, వ్యవసాయదార్ల సంఘం మాజీ అధ్యక్షులు కొణతాల మోది నాయుడు, పాల సొసైటీ మాజీ అధ్యక్షులు బొడ్డేడ రమణబాబు, ఆడారి సూరిబాబు, కొణతాల వెంకటరమణ, బొడ్డేడ ఫణీంద్ర, కొణతాల సూకరాజు, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-దేవరాపల్లి: దేవరాపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని దేవరాపల్లి, తారువ 11కెవి ఫీడర్‌లో మెయింటెనెన్స్ పనుల దృష్ట్యా ఈనెల 20న శుక్రవారంఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ నర్సీపట్నం ఇఇ వి.డి.వి.రామకృష్ణ తెలిపారు. దేవరాపల్లితో పాటు వెంకటరాజుపురం, తెనుగుపూడి, గరిశింగి గ్రామాలకు విద్యుత్ సరఫరాకు ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి- కశింకోట : మండలం అచ్చర్ల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు కొన్ని ఆరోగ్య సూచనలు చేశారు. డెలివరీ అయ్యే వరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యసిబ్బంది సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ధనలక్ష్మి, సచివాలయ మహిళా పోలీస్ విమల, ఎంఎల్‌హెచ్‌పి శ్యామ్, అంగన్వాడీ కార్యకర్త సిహెచ్. కమలాదేవి, ఆశా కార్యకర్త పి.రామలక్ష్మి, ఆయా ఎస్.అప్పలనరస బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

వర్షంతో ఉపశమనం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట / వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది పరిసర ప్రాంతాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.రోజంతా ఎండతో అల్లాడిన ప్రజానీకానికి సాయంత్రం ఉపశమనం లభించింది.వేసవిని తలపించే విధంగా సాయంత్రం వరకు ఎండ కాసింది.ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉరుములు మెరుపులు పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది.లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. వాతావరణం చల్లబడింది. వరి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని సీతానగరం, వెంకుపాలెం, దిబ్బపాలెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేస్తున్న రైతులకు ఆర్ఎఆర్ఎస్ సైంటిస్టులు డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ గౌరీ అధ్వర్యంలో అవగాహన కల్పించారు. సంబంధిత సిబ్బంది అప్పలరాజు, శ్రీనివాసరావు, అప్పారావు ఏసిఆర్‌పిలు 21 మంది వరి రైతుల క్షేత్రాలు సందర్శించారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

-తరలించకుండా కందకాలు ఏర్పాటు చేసిన అధికారులు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో నదీ పరివాహక ప్రాంతాలపై రెవెన్యూ, పోలీసు అధికారులు, తహసిల్దార్ జానకమ్మ, స్థానిక ఎస్సై రమేష్‌లు ఇసుక అక్రమ రవాణాపై చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు పందూరు, రామచంద్రపురం, గొట్టువాడ, చౌడువాడ, రాజుపేట, సహా వివిధ గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో గురువారం రెవెన్యూ పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో ట్రాక్టర్లు, ఎడ్ల బళ్ళు కూడా వెళ్లేందుకు అవకాశం లేకుండా కందకాలు తవ్వి నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు. ట్రైరు బండ్ల ద్వారా ఇసుకను నిల్వ చేసి రాత్రి సమయంలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న విషయం తెలుసుకున్న అధికారులు అక్రమ రవాణా జరగకుండా ఏర్పాట్లు చేశారు. కాగా గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు నిర్మాణాలు చేపట్టుకున్న ఇళ్లకు ఇసుకను ప్రభుత్వం ఉచితంగా తీసుకువెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సందర్భంగా అధికారులు తీసుకుంటున్న చర్యలకు సామాన్యుల పరిస్థితి ఏమిటది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిత్యం రెవెన్యూ, సచివాలయ, పోలీసు అధికారులు అందుబాటులో ఉండి వాస్తవానికి ఇసుక అవసరం అయిన వారికి నది నుంచి తరలించుకునే అవకాశం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు రమేష్, అప్పారావు, ఆషా, అనూష పాల్గొన్నారు.

కందకాలు ఏర్పాటు చేయిస్తున్న తహశీల్దార్

అవగాహన కల్పిస్తున్న కనకమహాలక్ష్మి

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి-కొత్తకోట:బాల్య వివాహాలపై సమాచారం ఇవ్వాలని అనకాపల్లికి చెందిన సీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి కె.కనకమహాలక్ష్మి కోరారు. గురువారం రావికమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల్య వివాహాల నిరోధక చట్టం అమల్లో ఉన్నందున బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన యెడల తక్షణం హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 100 కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బ్రహ్మాజీ, హెచ్ఎం మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఇ-పంట నమోదు

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రస్తుతం మండలంలో ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి సుధారాణి చెప్పారు. గురువారం ఆమె మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం ఖరీఫ్‌లో తప్పకుండా పంటను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాలను సందర్శించి వ్యవసాయ సహాయకుల ద్వారా పంటను నమోదు చేసుకుని, ఈకేవేసీ చేసుకోవాల్సి ఉందన్నారు.

ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు, సిఐ

నర్సీపట్నం రోడ్డులో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం మున్సిపాలిటీ మెయిన్ రోడ్డులో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. మెయిన్ రోడ్డులో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ఈ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ రేవతమ్మ పేర్కొన్నారు. తొలగింపు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పద్మావతి

దేవీ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 3న గురువారం ఉదయం 9:18 గంటలకు కల శస్థాపనతో ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 13వ తేదీన ఆదివారం ఉదయం 6 గంటలకు చండీయాగ సహిత పూర్ణాహుతితో ముగింపు కార్యక్రమం జరగనుంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక గోడపత్రికను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసంలో ఆయన సతీమణి చింతకాయల పద్మావతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంపా నాగేంద్ర రాజు మాట్లాడుతూ, ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో దివ్యతేజ, వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, జాలుమురి రాజ్ కుమార్, రుత్తల కృష్ణ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లిస్తాం: జెసి

ప్రజాశక్తి-నక్కపల్లి:అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి కారిడార్ రైతులు, నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం కాగిత గ్రామం నుంచి పాటిమీద వరకు కారిడార్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఈ మేరకు రైతుల నుంచి భూసేకరణ చేపట్టారు .రైతులు వద్ద నుంచి సేకరించిన భూములకు చెల్లించనున్న పరిహారంపై చర్చించారు. వేంపాడు రెవిన్యూ పరిధిలో ఉన్న భూములకు ఎకరానికి రూ.46 లక్షలు, కాగిత రెవిన్యూ పరిధిలో ఉన్న భూములకు ఎకరానికి రూ.60 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని జెసి వెల్లడించారు. త్వరలోనే సంబంధిత రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. రైతుల సమస్యలపై ఆమెకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి, కాగిత సర్పంచ్ రాజేష్, అమలాపురం పంచాయతీ సర్పంచ్ శంకర్రావు, ఉప సర్పంచ్ నరసింగరావు, నాయకులు సూరకాసుల గోవింద్ పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ కు వినపత్రం చేస్తున్న రైతులు

విభిన్న ప్రతిభావంతుల వివరాలు నమోదు చేయాలి

యాప్ ను డౌన్లోడ్ చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉపాధ్యాయులందరూ ప్రశస్త యాప్ ను డౌన్లోడ్ చేసుకుని విభిన్న ప్రతిభావంతుల వివరాలు నమోదు చేయాలని ప్రత్యేక ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ కోరారు. మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్ పై అవగాహన కల్పించారు. యాప్‌లో విభిన్న ప్రతిభా వంతుల విద్యార్థులను సర్వే చేసి, స్క్రీనింగ్ చేయడంతో వారిలో విద్యాపరంగా, మానసిక, శారీరక పరంగా ఏమైనా లోపాలు ఉంటే గుర్తించేందుకు ఈ యాప్ ఎంతగానో దోహద పడుతుందన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

కోటవురట్లలో ర్యాలీ చేపడుతున్న అధికారులు

ప్రజాశక్తి-కోటవురట్ల:గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని కోటవురట్ల సచివాలయ కార్యదర్శి శ్రీనివాసరావు కోరారు. గురువారం ఆయన స్వచ్ఛతే హి కార్యక్రమంలో భాగంగా సచివాలయ పాలకవర్గ సభ్యులు స్థానిక నాయకులతో గ్రామంలో పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం నుండి పలు కాలనీల గుండా ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏపిఆర్డి భానోజీరావు, స్థానిక ఎంపీటీసీ సూర్యారావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట:మండలంలోని ఆర్ భీమవరం గ్రామం లో గురువారం స్వచ్ఛ త హే సేవా కార్యక్రమాలు చేపట్టారుఉ. గ్రామ సర్పంచ్ బల్లిన అమ్మునాయుడు మాట్లాడుతూ, గ్రామంలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గొల్లవిల్లి సత్యనారాయణ, నాయుడు, వెంకునాయుడు, పెద అర్జున్, రమనాజి, వార్డ్ మెంబర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

అనకాపల్లి : స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భీమర శెట్టి రాంకీ నాయకత్వంలో తుమ్మపాల పిహెచ్‌సి ఆవరణలో మొక్కలు నాటారు. శంకరం వెళ్లే బొజ్జన్నకొండ రోడ్డు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, జనసేన మండల నాయకులు చదరం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రి బాబి, బిల్లూరి చంద్రశేఖర్, రాపేటి రామ్‌కుమార్, పీలా విశ్వేశ్వరరావు, కోన అప్పారావు, బుదిరెడ్డి సూరిబాబు, దియ్యపు సింహాచలం యాదవ్, చదరం చిన్న, కోన దుర్గ, సందిన సునీల్, బొడ్డపాటి చిన్న రాజా రావు, కొణతాల రమణ బాబు, నాయుడు పాల్గొన్నారు.

సబ్బవరం.: మొగలిపురంలో.గ్రామ కార్యదర్శి సంతోషి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి , కాలువలను శుభ్రం చేసారు గ్రామ సర్పంచ్ గండి అరుణ, ఎంపిటిసి తమరాన సన్యాసమ్మ, బంగారు నాయుడు, వార్డు సభ్యులు అంగటి నానాజీ, తమరాన సత్యనారాయణ, గొటివాడ ఈశ్వరమ్మ,బైలపూడి రాంబాబు పాల్గొన్నారు.

వడ్డాది : వడ్డాది గ్రామంలో ఇఒ లోవరాజు ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛతా హి సేవా ర్యాలీ నిర్వహించారు.కస్తూర్బా ప్రత్యేకాధికారి కోసూరి అన్నపూర్ణ, పంచాయతీ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలను ఇస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -కోటవురట్ల:వివిధ స్వచ్ఛంద సంస్థలు మండలానికి పలు విధాలుగా సేవలు అందజేయాలని మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను కోరారు. గురువారం కైలాసపట్నం, రాజగోపాలపురం పాఠశాలలో విద్యార్థులకు సత్యసాయి ఫౌండేషన్ సంస్థ అందించిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక ఎస్సై రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎఒ సౌజన్య

సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో 'ఆత్మ' ఆధ్వర్యంలో వరిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. గురువారం ఉదయం సర్వసిద్ధి గ్రామ పంట పొలాలను శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు వరిలో భాస్వరం, పొటాష్ ఎరువులు సిఫార్సు చేయబడిన మోతాదులో తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఈ వాతావరణానికి పొడ తెగులు వచ్చే అవకాశం ఉందని, రైతులు వరి నారుమడి చుట్టూ ఉన్న గట్లపై ఉన్న కలుపుని కోసి వేయాలన్నారు. పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంలో భాగంగా నాణ్యమైన విత్తనాలను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సౌజన్య, డీఆర్‌సి వ్యవసాయాధికారి విజేత, గ్రామ సర్పంచ్ గణేష్, గ్రామ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

గురజాడ జయంతికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: ప్రముఖ రచయిత గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి నిర్వహణకు ఎస్.రాయవరంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు గురజాడ పౌండేషన్ సభ్యులు తెలిపారు. గురువారం వారు తెలిపిన వివరాల ప్రకారం మహాకవిగా ప్రసిద్ధి పొందిన గురజాడ జన్మస్థలం అప్పటి బ్రిటీష్ ఇండియా మద్రాసు ప్రెసిడెన్సీ ప్రస్తుతం ఉమ్మడి విశాఖ జిల్లాలోని సర్వసిద్ధి రాయవరం గ్రామం అని అన్నారు. 21 సెప్టెంబర్ 1862 లో జన్మించినట్లు తెలిపారు. మహాకవి జయంతిని ఘనంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 20, 21 తేదీలలో పలు కార్యక్రమాలు చేపడతామని పౌండేషన్ సభ్యులు బొలిశెట్టి గోవిందు తెలిపారు.

జిసిసి సేల్స్‌మ్యాన్ మృతి

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం లో కళ్యాణపులోవ జిసిసి డిపో సేల్స్ మ్యాన్ కిమిడి అప్పారావు గురువారం అనారోగ్యం తో మృతి చెందారు..సేల్స్ మ్యాన్ అప్పారావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు.మండల రేషన్ డీలర్ల సంఘం సభ్యులు అప్పారావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగరాజు, రేషన్ డీలర్ల సంఘ సభ్యులు కోట గోవిందరావు, సింగంశెట్టి మహేశ్వరరావు రాజు నాయుడు పాల్గొన్నారు.

జెట్టీ నిర్మాణం కోసం మత్స్యకారుల వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఎస్.రాయవరం మండలం వాకపాడు పంచాయతీ బంగారమ్మ పాలెం లో ఎన్ఏఓ బి ప్రాజెక్ట్‌తో ఈ ప్రాంతంలో త్వరలో చేపల వేటపై పూర్తి నిషేధం విధిస్తారని, జెట్టి నిర్మాణం చేపట్టాలని మత్స్యకారులు కోరారు. నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ కు గురువారం ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యులు పేర్ల మాధవ ఆధ్వర్యంలో మత్స్యకారులు వినతిపత్రం అందజేశారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని ఒప్పందం మేరకు జెట్టి నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శివ దత్ మాట్లాడుతూ, మత్స్యకారుల సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి జెట్టి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విరాళాలు సేకరిస్తున్న సిబ్బంది

విజయవాడ వరద బాధితులకు
ప్రజాశక్తి ఆధ్వర్యాన విరాళాల సేకరణ

ప్రజాశక్తి- నర్సీపట్నంటౌన్

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రజాశక్తి సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో విరాళాల సేకరించారు. ముందుగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల గాంధీజీ విగ్రహం వద్ద ప్రారంభించిన ప్రజాశక్తి పత్రిక సిబ్బంది విరాళాలను సేకరించారు. టౌన్ రిపోర్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, దాతలు ఎవరైనా విరాళాలు ఇవ్వాలంటే స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వరద బాధితులకు ఆపన్నహస్తం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివో రవిశేఖర్, శంకర్ , రూరల్ రిపోర్టర్ జగదీష్ తరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలను కౌన్సిల్ అజెండాలో పెట్టాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి కార్మికుల సమస్యలను జివిఎంసి కౌన్సిల్ అజెండాలో పెట్టాలని గురువారం జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్‌కు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి నాయకత్వంలో ఆఫీస్ బేరర్లు వినతి పత్రాలు అందజేశారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ పైన తెలిపిన సమస్యలను కౌన్సిల్ అజెండాలో లేవనెత్తడం జరుగుతుందని తెలిపారు. ఇన్‌కమ్ ట్యాక్స్ జమ చేయుటకు, లోడర్లకు బకాయి జీతాలు చెల్లింపు కోసం ఫైలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు వెల్లడించారు. విజయవాడ వరద బాధితుల సేవలు నిమిత్తం గణనీయమైన కృషిచేసిన కమిషనర్‌కు వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలుపగా, 2500 మంది పారిశుధ్య కార్మికులను పంపించినందుకు సిఐటియుకు కమిషనర్ సంపత్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సంఘం నాయకులు ఉరుకూటి రాజు, ఎస్.గణేష్, నాయుడు, సీర రమణ, కె.వెంకటరావు, కృష్ణంరాజు, పి.శ్రావణ్, అనిల్ కుమార్ ఉన్నారు.

వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్‌కు 30న మహా ధర్నా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఈ నెల 30న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ జగదాంబ సిఐటియు కార్యాలయంలో గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ రోజురోజుకూ ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మినెంట్ కార్మికుల సంఖ్య తగ్గుతోందని, వారి స్థానంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. హెచ్‌పిసిఎల్‌లో 600 మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా.. సుమారు 10 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, ఇలా రైల్వే, విద్యుత్, ఆర్‌టిసి, యూనివర్శిటీ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. సంపద సృష్టిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక చట్టాలు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శాశ్వత స్వభావం కలిగిన పనులు చేస్తున్న వారందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. కానీ ఎక్కడా అది అమలు కావడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీ సిఫార్సుల మేరకు కనీస వేతనం రూ.26 వేలకు తక్కువ లేకుండా చెల్లించాల్సి ఉన్నా అమలు కావటం లేదన్నారు. 2006 నుండి రాష్ట్రంలో కనీస వేతనాల జిఒలను సవరించటం లేదని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచుతూ ప్రభుత్వం జిఒలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశ రక్షణ రంగంలో కూడా కాంట్రాక్ట్ పద్ధతిని, ఫిక్స్‌డ్ టెర్మ్ ఎంప్లాయిమెంట్ పద్ధతిని అమలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ నేపథ్యంలో జరిగే మహాధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, కెఎం.కుమారమంగళం, పి.మణి, కార్యదర్శులు బి.జగన్, జి.అప్పలరాజు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ఇళ్ల స్థలాలు పరిశీలన

ప్రజాశక్తి-రోలుగుంట:మండల కేంద్రమైన రోలుగుంట గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల ఏర్పాటుకు తనవంతంగా ఎంపిటిసి సుర్ల రామకృష్ణ తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు హౌసింగ్ డిఈ ఎస్‌వి ఎస్.శ్రీనివాసరావుతో కలిసి రోలుగుంట గ్రామానికి కిలోమీటరు దూరంలో గల రుత్తల వారి కల్లాల వద్ద కొమరవోలు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 75,80లో సుమారు ఐదెకరాల భూమిని పరిశీలించారు. ఏలూరు రామారావు తన జిరాయితీ భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్. రాజుకు లేఖ అందజేయడం జరిగిందని ఎంపిటిసి తెలిపారు. దీంతో డిఇ శ్రీనివాసరావు స్థల పరిశీలన చేశారు. ఎంపిటిసి మాట్లాడుతూ సుర్ల వారి కుటుంబం సహకారంతో గ్రామస్థులకు స్థలాలు ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నామన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు, ఎంపిటిసి

ఎస్ఐ సతీష్‌కి అభినందనలు

ప్రజాశక్తి -చీడికాడ:నూతనంగా విధుల్లో చేరిన సబ్ ఇన్స్పెక్టర్ సతీష్‌ని మండల వైసీపీ కన్వీనర్ గొల్లవెల్లి రాజబాబు, మండల పార్టీ అధ్యక్షులు జయమ్మ, సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న నాయకులు